## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.05-01-2018.**

## <u>బిజేపి పార్టీ మీటింగ్‌కు ఆటంకం కలిగించిన నిందితులకు జరిమానా లేక జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017వ సంవత్సరంలో **క్రైం.నెం.289/2017 సెక్షన్ 447, 143, 290 ఐ.పి.సి** కేసులో నిందితులైన గుంటూరుకు చెందిన 1) ఎనుమాల యేహాన్ (32) 2) బండెల బాబు రాజేంద్ర ప్రసాద్ అలియాస్ చంటి (30), 3) దేవులూరి విజయకుమార్ (39) 4) జొన్నలగడ్డ నాగేశ్వరరావు (51)కు ఈ రోజు అనగా ది.05.01.2018న మొదటి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు వారు నిందితులకు రూ.2,000 జరిమానా లేదా ఒక నెల జైలు శిక్ష విదించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. ది.25.05.2017వ తేది మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ గ్రౌండ్ నందు జరుగుతున్న బీజేపి కార్యక్రత్తల మహా సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అధిదిగా బీజేపి పార్టీ అధ్యక్షులు శ్రీ అమిత్‌షా గారు హాజరకాగా సమేవేశం జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా సమావేశానికి ఆటంకపరచాలనే ఉద్దేశ్యంతో యమ్.ఆర్.పి.ఎస్ కార్యక్రత్తలు చొచ్చుకుని వచ్చి ఎస్.సి లను ఎ.బి.సిల వర్గీకరణ చేస్తానని చెప్పి, చేయనందున ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా పెద్ద పెద్దగా అరుస్తూ కేకలు వేయడం జరిగింది. అంతట గుడివాడకు చెందిన బొడ్డు బాల బవీజ్ మాచవరం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ జి.గురు ప్రకాష్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులైన గుంటూరుకు చెందిన 1) ఎనుమాల యేహాన్ (32) 2) బండెల బాబు రాజేంద్ర ప్రసాద్ అలియాస్ చంటి (30), 3) దేవులూరి విజయకుమార్ (39) 4) జొన్నలగడ్డ నాగేశ్వరరావు (51)లు వారంతట వారుగా నేరం ఒప్పుకుని నేరం అంగీకరించినందున మొదటి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శ్రీ రమేష్ బాబు గారు ఈ రోజు అనగా ది.05.01.2018న నిందితులకు రూ.2,000 జరిమానా లేదా ఒక నెల జైలు శిక్ష విదించడం జరిగింది.

---xx---